క్లుప్తంగా

నీలమణి అమ్మవారికి చీరలతో అలంకరణ



సారవకోట: మండలంలోని అవలింగి నీలమణి అమ్మవారిని బుధవారం 500 చీరలతో అలంకరించి శోభాయాత్ర నిర్వహించారు. వసంత త్రిరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని ఇంటికొక కొత్త చీర చొప్పున సేకరించి అలంకరించారు. వివిధ వేషధారణలతో శోభాయాత్రను అవలింగి, బుడితి, చీడిపూడి గ్రామాల్లో నిర్వహించారు.

144 సెక్షన్ అమలు



తహసీల్దార్ కార్యాలయ పరిసరాలను పరిశీలిస్తున్న సీఐ సాయి

పాతపట్నం: ఎన్నికల నోటిఫికేషన్ గురువారం జారీ కానుండటంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం 144 సెక్షన్ అమలులోకి వచ్చిందని పాతపట్నం సీఐ నల్లి సాయి తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి 100 మీటర్ల మార్కింగ్ గుర్తించారు. ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు వచ్చినప్పుడు ప్రజలు 100 మీటర్లు దూరంలో ఉండాలన్నారు. ర్యాలీ, ప్రదర్శనలు, నలుగురు గుమిగూడి ఉండకూడదన్నారు. ప్రభుత్వ కర్రలమెంట్, ఐటీడీఏ కార్యాలయం వరకు మార్కింగ్‌లు గుర్తించామన్నారు. ఎస్ఐ మహమ్మద్ యాసిన్, ఏఎస్ఐలు శ్రీనివాసరావు, సింహాచలం, టీడీ ప్రసాదరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఏర్పాట్ల పరిశీలన



తహసీల్దార్ కార్యాలయ ఆవరణాన్ని ఆర్వోతో కలిసి పరిశీలిస్తున్న డీఎస్పీ

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ విడుదల కానుండటంతో నామినేషన్లు స్వీకరించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని నరసన్నపేట ఆర్వో రామ్మోహన్‌రావు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు నిబంధనల పాటించాలన్నారు. అభ్యర్థితోపాటు మరో నలుగురు లోపలికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నరసన్నపేటలో ఏర్పాట్లను ఎస్‌బీ డీఎస్పీ త్రినాథరావు బుధవారం పరిశీలించారు. ఆర్వో తో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఐ ప్రసాదరావు, ఎస్ఐ అశోక్‌బాబుకు సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌ను డీఎస్పీ పరిశీలించారు. ఈవీఎంలు వచ్చిన వెంటనే డిగ్రీ కళాశాల వద్ద పోలీసు భద్రత ఉంటుందన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



ఆదినారాయణకు పార్టీ కండువా వేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

సారవకోట: మండలంలోని బుడితి గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా నాయకుడు వెలమల ఆదినారాయణ బుధవారం పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ధర్మాన కృష్ణదాస్ విజయానికి తనవంతు కృషి చేస్తానని ఆదినారాయణ అన్నారు. అలాగే చిన్నకిట్టాలపాడు పంచాయతీ కురిడింగి గ్రామానికి చెందిన లుకలాపు సింహాచలం, ఆయన సోదరుడు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో చేరారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు.

ఉపాధి వేతనదారుడికి గాయాలు



చికిత్స పొందుతున్న రమేష్ గౌడ్

మెళియాపుట్టి: మండలంలోని పూలసారి గ్రామానికి చెందిన రమేష్ గౌడ్ అదే గ్రామంలోని ఈతల బంద చెరువులో బుధవారం ఉపాధి పని చేస్తూ గట్టుపై నుంచి జారిపడి గాయపడ్డారు. కాలికి బలమైన గాయం కావడంతో విషయం తెలుసుకున్న ఈసీ ఆదినారాయణ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతిరావు పనివద్దకు వెళ్లి రమేష్ గౌడ్‌ను వెంటనే పలాస ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి శ్రీకాకుళం తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు.

25న ధర్మాన కృష్ణదాస్ నామినేషన్

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో నరసన్నపేట అసెంబ్లీ నుంచి వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఈ నెల 25న నామినేషన్ వేయనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు బుధవారం తెలిపారు. టీడీపీ అభ్యర్థిగా బగ్గు రమణమూర్తి 20వ తేదీన నామినేషన్ వేయనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి నర్సింహమూర్తి 19న నామినేషన్ వేయనున్నారు. ఈ మేరకు ఆయా పార్టీల నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కల్యాణం.. కమనీయం

ఊరూరా పచ్చని పందిళ్లు.. ఎటు చూసినా ఆధ్యాత్మిక శోభే.. ఎవరి నోట విన్నా రామ నామమే. మాఊరు దేవుడు..అందాల రాముడు పాటలే.. శ్రీరామ నవమి ఉత్సవాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాలయాలను సుందరంగా అలంకరించారు. సీతారాముల కల్యాణం, పట్టాభిషేకాన్ని వేదపండితులు జరిపించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. భక్తజనం కనులారా వీక్షించి తరించారు. వేకువజాము నుంచి రామాలయ, ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు వెళ్లి పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు మరింత భక్తిభావాన్ని పెంచాయి. పూజా కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు భాగస్వాములయ్యారు.

– సాక్షి నెట్‌వర్క్



సారవకోట: వెంకటాపురం రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సారవకోట: బుడితి జంక్షన్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు



హిరమండలం: సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు



మెళియాపుట్టి: చాపర పెద దేవాంగుల వీధిలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు



ఆమదాలవలస రూరల్: కణుగులవలసలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు



ఎల్.ఎన్.పేట: శ్యామలాపురంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు



సరుబుజ్జిలి: రొట్టవలస శ్రీరామానందాశ్రమంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నరసన్నపేట: మెయిన్ రోడ్డులోని రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కొత్తూరు: పారాపురం కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకుడు



హిరమండలం: చొర్లంగి రామాలంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పొందూరు: రామభజన వీధిలో పూజలందుకుంటున్న శ్రీరాముడు



నరసన్నపేట: జట్టు కలాసీ సంఘ భవనం వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పాతపట్నం: పెద్దలోగిడిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సుపరిపాలనకు మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఓటర్లను కోరారు. ఆమదాలవలస మండలంలోని నెల్లిపర్తి గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సారవకోట మండలంలోని అవలింగి గ్రామంలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. నరసన్నపేట మేజరు పంచాయతీ పరిధిలోని లచ్చుమన్నపేట పరిసర వీధుల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. జలుమూరు మండలంలోని కొండపోలవలస, పర్లాం తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, వైఎస్సార్‌సీపీ బీసీ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతపట్నం మండలంలోని కొనంగి, భీముడుపేట, చీపురగుడ్డి గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి, గిరిజనుల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. కొత్తూరు మండలంలోని మహసింగి గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస రూరల్: నెల్లిపర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస రూరల్: నెల్లిపర్తి లో స్పీకర్ తమ్మినేని సీతారాంకు హారతి ఇస్తున్న మహిళ



నరసన్నపేట: లచ్చుమన్నపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



జలుమూరు: కొండపోలవలసలో మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్



సారవకోట: అవలింగిలో మేం సిద్ధం అంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, గ్రామస్తులు, పార్టీ నాయకులు



జలుమూరు: కొండపోలవలస యువతతో ధర్మాన కృష్ణచైతన్య



పాతపట్నం: కొనంగిలో గిరిజన మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: మహసింగిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ

సర్వేపల్లి సేవలు మరువలేనివి



సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో ఉన్న నవజీవన్ అనాథ ఆశ్రమంలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు బందన శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వేపల్లి ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయుడు డోకిపర్తి షణ్ముఖరావు వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రామరాజు, ఎస్.షణ్ముఖరావు, నరసింహ రెడ్డి, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

అనధికార కనెక్షన్లతో తాగునీటికి ఇబ్బందులు



మిరియాపల్లిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన కనెక్షన్

ఎల్.ఎన్.పేట: మండలంలోని మిరియాపల్లితో పాటు పలు గ్రామాలకు మెగా రక్షిత తాగునీటి పథకం నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నారు. మిరియాపల్లిలోని నాయుడు వీధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం అధికారులు కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేశారు. ఈ వీధిలో పైపులైన్ నుంచి కొందరు వ్యక్తులు అనధికార కనెక్షన్లు ఏర్పాటు చేసుకున్నారు. తరువాత ఉన్న వీధులకు, గ్రామాలకు తాగునీరు సరఫరా జరగకుండా నిలిచిపోతుందని మిరియాపల్లి, వాడవలస, దబ్బపాడు గ్రామాలకు చెందిన ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. మిరియాపల్లి నాయుడు వీధిలో ఉన్న అనధికార కనెక్షన్లను తొలగించాలని కోరుతున్నారు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పోలాకి:

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం విశ్వశాంతి పాఠశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన ప్రమాదాలను వివరించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాక్ డ్రిల్ ద్వారా తెలియజేశారు. ఎస్ఎఫ్ఓ వరహాలు, ఎల్ఎఫ్ సుందరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

21న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 21వ తేదీన హాజరుకావాలని ప్రిన్సిపాల్ రత్నకుమారి బుధవారం తెలిపారు. ఉదయం 8 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులు హాల్ టికెట్, బాల్‌పెన్(బ్యాక్, బ్లూ), ప్లాంక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలన్నారు.

మార్కెట్ యార్డ్‌లో వాకింగ్‌కు రావద్దు

పాతపట్నం: ఎన్నికల నేపథ్యంలో పాతపట్నం మార్కెట్ యార్డు ఆవరణలో వాకింగ్‌కు ప్రజలు రావద్దని ఎస్ఐ మహమ్మద్ యాసిన్ బుధవారం తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో స్ట్రాంగ్ రూమ్‌కు కేటాయించామన్నారు. ఈవీఎంలు వచ్చినందున సీఆర్పీఎఫ్ పోలీసులు కాపలా కాస్తున్నారన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.